

ఇస్రో ప్రయోగం సక్సెస్ టీంలో ధర్మవరం వాసి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ఇస్రో ఆధ్వర్యంలో ఆదివారం ప్రయోగించిన భారీ ఉపగ్రహం సక్సెస్ టీంలో ధర్మవరం పట్టణానికి చెందిన ఇంజనీర్ ఉన్నాడు. ధర్మవరం పట్టణానికి చెందిన అంబటి ప్రవీణ్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ఇస్రోలో ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. ఆదివారం తొలిసారిగా భారతదేశంలో అత్యంత బరువైన స్వదేశీ ఉపగ్రహం సక్సెస్‌లో ప్రవీణ్ కుమార్ పాలుపంచుకున్నారు. భారీ ఉపగ్రహం నింగిలోకి వెళ్లి విజయవంతం కావడంతో తోటి ఉద్యోగులతో కలసి ప్రవీణ్ కుమార్ సంబరాలు చేసుకున్నారు. ధర్మవరం పట్టణానికి చెందిన ప్రవీణ్ కుమార్ స్నేహితులు, బంధువులు ప్రవీణ్ కుమార్ కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.



అంబటి ప్రవీణ్‌కుమార్

యాజమాన్యాలకు చుట్టాలుగా కార్మిక చట్టాలు

కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు అలుపెరగని పోరాటం
జిల్లా మహాసభ ముగింపులో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు

ప్రజాశక్తి-హిందూపురం

కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోనికూటమి ప్రభుత్వం యాజమాన్యాలకు చుట్టాలుగా మార్చుతోందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు, సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. సిఐటియు 10వ జిల్లా మహాసభ సందర్భంగా సోమవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి వేదికలో ప్రతినిధుల సభ నిర్వహించారు. ముందుగా సిఐటియు జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. జెడ్ పి శ్రీనివాసులు, దిల్షాద్, నరసింహులు అధ్యక్ష వర్గంగా ప్రతినిధుల సభ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత 44 కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా చట్టాల్లో మార్పులు చేసి వేతన జీవులను కార్పొరేట్, పారిశ్రామికవేత్తలకు బానిసలుగా చేయడానికి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 73 షెడ్యూల్లోని కార్మికులు మునిసిపల్ అంగన్వాడీ ఆశా తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిరంకుశ విధానంతో వీరు తమ సమస్యలపై నిరసన తెలుపుకొనే అవకాశం కోల్పోతారన్నారు. మోడీ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక హక్కులపై నిరంకుశ దాడులకు పాల్పడుతున్న కార్పొరేట్ వర్గాల తీరుపై ఉద్యమించడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు మాట్లాడుతు కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీరం చేస్తోందని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని సైతం అమలు చేయడం లేదన్నారు. శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి దిల్షాద్ మాట్లాడుతు మహిళా కార్మికులపై పని ప్రదేశాల్లో జరుగుతున్న లైంగిక వేధింపులతో వారు దినదిన గండంగా బతుకుతున్నారని అన్నారు. మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో పలు తీర్మానాలు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఈఎస్ వెంకటేష్, సాంబశివ, బాబావలి, లక్ష్మినారాయణ, ఉషారాణి, శ్రీదేవి. సౌభాగ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, స్థానిక నాయకులు రాము, రామకృష్ణతో పాటు జిల్లా నలుమూలల నుంచి ఎంపిక చేసిన ప్రతినిధులు అంగన్‌వాడీ, ఆశా, భవన నిర్మాణ కార్మికులు, బీడి కార్మికులు, సివిల్ సప్లైయి హమాలీలు, మున్సిపల్ కార్మికులు, వివిధ రంగాల స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

43 మందితో జిల్లా కమిటీ

సిఐటియు జిల్లా మహాసభలో 43 మందితో సిఐటియు జిల్లా కమిటీ, 16 మంది ఆఫీస్ బేరర్స్ తో సిఐటియూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షులుగా జడ్‌పి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.ఎల్. నరసింహులు, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా ఈఎస్ వెంకటేష్, దిల్షాద్, సిఎస్. శ్రీదేవి, పెడపల్లి బాబా, ఉషారాణి, అయూబ్ ఖాన్, ముత్యాలు, కార్యదర్శులుగా సాంబశివ, రాము, వి.శ్రీదేవి, సౌభాగ్య, పైపల్లి గంగాధర్, బాబ్జాన్‌తో పాటు 27 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.



జిఎల్. నరసింహులు



జెడ్‌పి. శ్రీనివాసులు



ఎన్. లక్ష్మినారాయణ



అర్ధాంతరంగా ఆగిన మెడికల్ కళాశాల భవన నిర్మాణం వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు

వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-పెనుకొండ

మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోని నడపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్ అన్నారు. నిర్మాణ దశలో ఆగిపోయిన పెనుకొండలోని వైద్య కళాశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ను పీపీపీ పద్ధతిన ప్రైవేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని విమర్శించారు. 2023 లో గత ప్రభుత్వం రూ.30 కోట్ల వరకు ఖర్చు పెట్టిందని ఇంత ఖర్చు పెట్టి ఇప్పుడు ప్రయివేటుకు ఇవ్వడం సబబు కాదని అన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం వైద్యకళాశాలల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కాలేజీల అవసరం చాలా ఉందని అన్నారు. రూ.500కోట్లను ప్రభుత్వం మంజూరు చేసి, వెనుక బడిన ప్రాంతమైన పెనుకొండలో తక్షణం మెడికల్ కళాశాల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఫీజులు ఉండవని, ప్రభుత్వం బాధ్యత వహించి వైద్య సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ ద్వారా సూపర్ స్పెషాలిటీ సేవలందంతాయన్నారు. గుండె, మూత్రపిండం, మెదడుకు, నాడి వ్యవస్థకు సంభందించిన వైద్యసేవలు పేద మధ్య తరగతి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రయివేటు మెడికల్ కాలేజీల వల్ల వైద్య విద్యార్థులకు ఫీజుల భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు వేలకోట్ల రూపాయల అప్పులు మాఫీ చేస్తూ మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ. 3వేల కోట్లు ఖర్చు చేయకపోవడం పాలకుల దివాలా కోరుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం పిపిపి నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున చిరంజీవి, మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిఐటియు నేత మృతి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ఉమ్మడి అనంతపురం జిల్లా సిఐటియు రవాణా రంగం అధ్యక్షులుగా గతంలో పనిచేసిన ధర్మ వరం పట్టణానికి చెందిన సయ్యద్ హైదర్ వలి ఆరు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆయన తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలు సుకున్న సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్‌హెచ్.బాషా, సిఐటియు నాయకులు అయూబ్ ఖాన్, ఆలకుంట మారుతి మాట్లాడుతూ 15 ఏళ్లుగా హైదరవలి సిపిఎం, సిఐటియుకి ఎన్నో సేవలు అందించారన్నారు. అలాంటి నాయకుడు మృతి చెందడం సిపిఎం, సిఐటియుకి తీరనిలోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. హైదర్‌వలి అంతక్రియలను మంగళవారం నిర్వహించన్నుట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.



హైదర్‌వలి (ఫైల్‌ఫొటో)



మెడల్స్‌ను చూపిస్తున్న విద్యార్థులు

పాలిటెక్నిక్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ స్థానంలో 'పురం' విద్యార్థులు

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం డి-ఫార్మసి ఫలితాల్లో హిందూపురం పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కృష్ణమూర్తి నాయుడు తెలిపారు.. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు డి-ఫార్మసీ విభాగంలో మొదటి సంవత్సర పరీక్షా ఫలితాలలో కళాశాల విద్యార్థిని ఎస్. షాజియా భాను వెయ్యికి 990 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే కళాశాలకు చెందిన ఎస్ అమీనా త్యాహిమ్ 969, జి.గ్రీష్మ సాయి రెడ్డి 962, ఎస్. సానియా సుల్తానా 962, ఎస్. అమ్రీన్ భాను 943, ఎస్. ఆర్షియా 933, ఎస్. షాహిస్తా భాను 923. యం. పూజ 922, ఆర్.ఎస్. ముతహిర 921, ఎస్ సుఫియా సార 906 మార్కులు సాధించారన్నారు. వరుసగా ఐదవ సంవత్సరం డి. ఫార్మసీ మొదటి సంవత్సర ఫలితాలలో కళాశాల విద్యార్థినులు ఉత్తమ స్థానాల్లో నిలబడటం ద్వారా హిందూపురం పట్టణానికి రాష్ట్ర స్థాయిలో గౌరవం తీసుకొచ్చారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను బహుకరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ శిక్షణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో ఆత్మ రక్షణ శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత, మునిసిపల్ ఉన్నత పాఠశాలలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి పేరిట ఆత్మరక్షణపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని అజీజియా మున్సిపల్ ఉర్దూ ఉన్నంత పాఠశాలలో శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థినిలకు ఆత్మరక్షణ విద్యలను నేర్పించడం జరుగుతుందన్నారు. మాస్టర్ రఫీక్ అహ్మద్, గంగాధర్ విద్యార్థినులకు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. ఈ శిక్షణను రెండు నెలల పాటు ఇవ్వనున్నట్లు చెప్పారు. రూపేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హిందూపురం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మున్సిపల్ పాఠశాలల్లో కరాటే మాస్టర్లు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఇఒ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం, ఫిజికల్ డైరెక్టర్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభా విద్యార్థులతో ఎంఇఒ, కరాటే మాస్టర్

సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు



సమావేశంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ప్రపంచానికి ఆధ్యాత్మిక శోభ చాటేలా శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లపై ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహిస్తుందని చెప్పారు. ఉత్సవాల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి పారిశుధ్యానికి ఎంతమంది కార్మికులను నియమిస్తున్నారు, ఉన్నవారి సంఖ్య, అదనంగా ఎంతమంది కావాలి, ఎన్ని ట్రాక్టర్లు ఉన్నాయి, కాంపాక్టర్, డస్ట్ బిన్స్ అందుబాటు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్‌తో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య ఏర్పాట్లపై పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ పబ్లిక్ హెల్త్ అధికారులతో చర్చించారు. ఈనెల 12లోగా అన్ని పనులు పూర్తి చేయాలని, అలాగే బారికేడింగ్, వివిఐపి మూమెంట్, వెస్టిగేటు ప్రదేశాలలో బార్కేడింగ్ ఉండాలని అన్నారు. రెవిన్యూ, పోలీస్, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్య శాఖలో ఒక బృందంగా పార్కింగ్ ప్రదేశాలలో తీసుకుంటున్న చర్యలు ఎంట్రీ ఎగ్జిట్‌లపై మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలన్నారు. అదనంగా విద్యుత్ శాఖ సిబ్బందిని ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు పలు సూచనలు చేశారు. ఆర్టీసీ ద్వారా ఏ రోజు ఎన్ని బస్సులు ఎక్కడెక్కడ నుంచి వస్తాయని ప్రణాళిక ప్రకారం కార్యాచరణను అమలు చేయాలన్నారు. చిత్రావతి నదిలో నిర్వహించే తెప్పోత్సవానికి స్విమ్మర్లు బోట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, ఒక ఎస్డిఆర్ఎఫ్ బృందం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులతో ఒక ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిచోట సూచిక బోర్డులు ఏర్పాటు ఉండాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఎస్ పి ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవాలకు సంబంధించి పటిష్టంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, ఎస్ఈ పిఆర్ మురళీమోహన్, డిపిఒ సమత, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ నరసింహ, విద్యుత్ ఎస్ఇ సంపత్ కుమార్, డిఎంహెచ్ఒ ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్, ఆర్అండ్‌బి, ఫైర్, ఉద్యానవనం, వివిధ శాఖల జిల్లా అధికారులు సత్యసాయి ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





పుట్టపర్తి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యవసాయ కూలీలు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ఇద్దరు వ్యవసాయ కూలీలు, ఓ యువకుడు మృత్యువాత

ప్రజాశక్తి-పుట్టపర్తి , ముదిగుబ్బ

శ్రీసత్యసాయి జిల్లాలో సోమవారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. పుట్టపర్తి మండలంలో ఇన్నోవా బైక్‌ను ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి చెందగా, ముదిగుబ్బ మండలంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న మరో ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ప్రమాదాలకు సంబందించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పుట్టపర్తి మండలంలోని పెడపల్లికి మహేష్(30), మాల రంగప్ప(31) సోమవారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకుని సూపర్ ఎక్స్‌ఎల్ వాహనంపై ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో వైఎస్ఆర్ కాలనీ దాటిన తర్వాత పుట్టపర్తి వైపు నుంచి ఎదురుగా అతివేగంగా వచ్చిన ఇన్నోవా వాహనం వీరిని ఢీకొనడంతో వారు ఎగిరిపడ్డారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహేష్, రంగమ్మను స్థానికులు 108 సాయంతో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దర మృతిచెందారు. మహేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాల రంగప్పకు వివాహం కాలేదు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆపకుండా వెళ్లిపోయింది. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పుట్టపర్తి రూరల్ ఎస్ఐ లింగన్న సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలంలో లభించిన వాహనం నెంబర్ ప్లేట్ ఆధారంగా విచారణ చేస్తామని ఆయన తెలిపారు. ఇద్దరు వ్యవసాయకూలీలు మృతిచెందిన ఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



మృతిచెందిన యువకుడు సుబ్బు

మరో ప్రమాదంలో యువకుడు : ముదిగుబ్బ మండలంలో సోమవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ముదిగుబ్బకు 3 కిలోమీటర్ల దూరంలో దొరిగల్లు నుంచి పులివెందుల వెళ్లే మార్గంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముదిగుబ్బకు చెందిన సుబ్బు(18) మృతిచెందాడు. దొరిగల్లుకు చెందిన వ్యక్తి గాయపడ్డాడు.

కల్తీ కల్లు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రాంతంలో కల్తీకల్లు విక్రయాలు సాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా బాధితులకు అండగా నిలవాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల కల్తీ కల్లు సేవించి ఆసుపత్రి పాలైన కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ హిందూపురం చుట్టుపక్కల గ్రామాలలో కల్తీ కల్లు తాగి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో పలువురు బాధితులు చికిత్సలు పొందుతున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వ అధికారులు దీనిపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో కల్తీకల్లు సేవించిన వ్యక్తులు మతిస్థిమితం లేకుండా, కుటుంబ సభ్యులను సైతం గుర్తు పట్టలేని స్థితికి చేరుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్తీకల్లు నివారించడంలో విఫలమైందని విమర్శించారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ కల్తీకల్లు తాగి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ఉన్న కల్తీకల్లు బాధితులను హుటాహుటిన ఇతర ప్రాంతాలకు తరలించారన్నారు. తాగితే ఒక సమస్య, కల్లు తాగక పోతే మరో సమస్య అన్న రీతిలో కల్లు తాగే వారి పరిస్థితి తయారయిందన్నారు. ఈ ప్రాంతంలో ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి, వాటి నుండి వెలవడే కల్లు ఎంత, సరఫరా అవుతున్న కల్లు ఎంత అన్న ప్రశ్నలకు ఎక్సైజ్ అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారని తెలిపారు. కల్లు లోకి నీరు పోస్తే సమస్య లేదేమో గాని రసాయనాలైనా డైజోఫామ్, ఆల్ఫోజోలం సిహెచ్‌లతో తయారయ్యే కల్లు తాగి ప్రజల ఆరోగ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో కల్తీ కల్లు నివారించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బీఎస్పీ నాయకులు దాసరి ఈశ్వరయ్య, సుబ్బరాయప్ప, న్యాయవాది లక్ష్మీనారాయణ, మౌలాలి, ఎస్ఆర్ పల్లి శ్రీనివాసులు, లేపాక్షి మండల అధ్యక్షులు నవీన్ కుమార్, నాయకులు బాబు, కొట్నూరు గంగప్ప, బాలం గంగాధర్, శంకర్, పెద్దన్న, ముని,పెద్దన్న, రవికుమార్, నడిపి వెంకటరాముడు, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు

అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం

కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతే ప్రామాణికంగా పరిష్కరించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన గ్రీవెన్స్ లో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇన్‌ఛార్జి డిఆర్ఒ సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 306 అర్జీలను స్వీకరించారు. గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పారదర్శకంగా పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా బాధ్యతాయుతంగా నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

భారీ, మధ్యతరహా పరిశ్రమ స్థాపనకు ప్రోత్సహించాలి : జిల్లాలో భారీ, మధ్యతరహా వస్త్ర పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలు స్థాపించే ఔత్సాహికులు ముందుకు వస్తే అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు మాట్లాడుతూ ఈనెల 7న జిల్లాలోని గుడిపల్లిలో రోడ్‌షో ఉంటుందని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇందులో పాల్గొనవచ్చు అన్నారు. వస్త్ర పరిశ్రమ (టెక్స్ స్టైల్) కు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఏపీఐఐసీ లేదా పరిశ్రమల శాఖను గాని లేదా 9154219850కు ఫోన్ చేసి సంప్రదించవచ్చున్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంజీవరాయునిపల్లెలో పట్టణంలోని బాల యేసు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో వాలంటీర్లు గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హరీష్ ఆధ్వర్యంలో మురుగుకాలువలను శుభ్రం చేసి, చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

త్వరలో కదిరికి ఉపముఖ్యమంత్రి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి అర్బన్

ఇటీవల తనకల్లు మండలంలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కదిరి నియోజకవర్గ అభివృద్ధికి భరోసానివ్వడం హర్షణీయమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. త్వరలోనే జనసేనపార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతంలో పర్యటించ నున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కదిరి ప్రాంత ప్రజల చిరకాల కోరిక జిల్లా ఎడిజె కోర్టు, హిందూపురం రోడ్డులో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాలలకు సిఎం చంద్రబాబు నిధులు కేటాయించ డం శుభపరిణామం అన్నారు. అలాగే ఖబరస్తాన్ అభివృద్ధి, రోడ్డు నిర్మాణాలపై ముఖ్యమంత్రితో చర్చించగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ తిరువీధులు, ఇక్బాల్ రోడ్డు, స్టెన్టింగ్ రోడ్డు వైండిగ్, పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు. సిఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసిన జిల్లా అధికార, నియోజకవర్గ యంత్రాంగం, కూటమి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో అభివృద్ధి పనులపై ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకుంటా మన్నారు. ఎన్నికల హామీలు నెరవేరుస్తూ, ప్రజల అవస రాలు తెలుసుకొని సత్వరమే పరిష్కరిస్తున్న కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలో ఆదరణ పెరిగిందన్నారు. ఇది చూసి ఓర్వలేని ఫేక్ పార్టీ సభ్యులు ఫేక్ పోస్టులు పెడుతూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తు న్నారని తప్పుపట్టారు. క్రికెట్ వరల్డ్ కప్ విజేత మహిళా జట్టుకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభినందనలు తెలిపారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

టూ టౌన్ ఎస్ఐగా వెంకటరాముడు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

టూ టౌన్ ఎస్ఐగా వెంకటరాముడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ శ్రీరాములు 6 నెలల క్రితం ఉద్యోగ విరమణ పొందారు. అప్పటి నుంచి ఎస్ఐ పోస్ట్ ఖాళీగా ఉండిపోయింది. దీంతో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరాముడు టూ టౌన్‌కు బదిలీ చేశారు. ఆయనకు సిఐతో పాటు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎస్ఐ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ప్రజలు కూడా గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవితం గడపాలని సూచించారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా స్టేషన్‌కు రావాలన్నారు.



ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-మడకశిర టౌన్

మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ శాంతాజయరాం ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిని సోమవారం ప్రారంభించారు. అనంతరం సిడబ్ల్యుసి సభ్యులు ఎన్. రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు కెవిపి.రామచంద్రరావు, ఆసుపత్రి ఛైర్మన్ జివి. రావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. జివి రావు మాట్లాడుతూ మడకశిర ప్రాంతంలో అత్యాధునిక ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేయడం ఎంతో అదృష్టమన్నారు. ఆరోగ్య రంగం క్షీణ దిశలో ఉందని, ఈ నేపథ్యంలోనే అంధత్వ నివారణ కోసం తాము సేవలు అందిస్తున్నామన్నారు. శ్రీరామ్‌రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతోనే ఆసుపత్రి ఏర్పాటు చేశామన్నారు. రెండెకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 5 కోట్ల వ్యయంతో అత్యంత కార్పొరేట్ స్థాయిలో నూతన సాంకేతిక ఆధునిక పరికరాలతో ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వివేకానంద కంటి ఆసుపత్రి ఛైర్మన్ జపానంద స్వామీజీ, మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రంరాజు, ఆసుపత్రి వైస్ ఛైర్మన్ తారా ప్రసాద్ దాస్, డాక్టర్ రాజురెడ్డి, డాక్టర్ రోహిత్ కన్నా, సిడబ్ల్యుసి మెంబర్ కొప్పలరాజు, మాజీ ఎమ్మెల్యేలు నర్సేగౌడ్, వైటి.ప్రభాకర్‌రెడ్డి, ఈరన్న, డాక్టర్ తిప్పేస్వామి, సుధాకర్, ప్రజలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆసుపత్రి ఛైర్మన్ జివి.రావు

రొళ్ల ఎస్ఐగా వీరేశ్

ప్రజాశక్తి-రొళ్ల

స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం నూతన ఎస్ఐగా వీరేష్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ కె.వీరాంజనేయులు రొద్దంకు బదిలీపై వెళ్లారు. అగళిలో పనిచేస్తున్న ఎస్ఐ వీరేష్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.

నేడు దాసరపల్లికి ఎమ్మెల్యే, కలెక్టర్ రాక

గుడిబండ : మండలంలోని దాసరపల్లి గ్రామ సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించడానికి మంగళవారం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్‌విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప తెలిపారు. కావున టిడిపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

వైద్య కళాశాలల ప్రయివేటీకరణపై వైసిపి ఉద్యమం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పట్టణంలో వైసిపి ఆధ్వర్యం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా సోమవారం వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమరనాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాయల్ పలు కళాశాలకు వెళ్లి పిపిపి విధానానికి వ్యతిరేకంగా విద్యార్థుల చేత సంతకాలు సేకరించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు వైద్యం, పేద పిల్లలకు వైద్య విద్యను దూరం చేయాలని చూస్తుందన్నారు. స్వలాభం కోసం తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు అప్పజెప్పేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు మీ కుటుంబంతో పాటు సమాజానికి వివరించాలని సూచించారు. అలాగే వైసిపి చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా నిలవాలని కోరారు. ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకునేంత వరకూ విద్యార్థి ఉద్యమాలు బలంగా చేయాలని పిలుపునిచ్చా మన్నారు. కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని రద్దు చేసుకోవాలని, లేనిచో ప్రజా ఉద్యమంలో కనుమరుగైపోతుందని హెచ్చరించారు.


విద్యార్థులకు వివరిస్తున్న వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నేతలు

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే పల్లెబాట

ప్రజాశక్తి-లేపాక్షి

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకే పల్లె బాట కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే బాలకృష్ణ పిఎ వీరయ్య తెలిపారు. ఆయన సోమవారం మండలంలోని మద్దిపి, బయన్నపల్లి, బసన్నపల్లి, మామిడిమాకులపల్లి, కంచిసముద్రం గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, నాయకులు నరసింహమూర్తి, నాగరాజు, ఈడిగ చంద్ర, రవి, శనివారమప్ప, తదితరులు ఉన్నారు.

రేషన్ పంపిణీలో అవకతవకలు..!

ప్రజాశక్తి-అమరాపురం

మండలంలో కొందరు స్టోర్ డీలర్లు తూకాల్లో పెద్దఎత్తున మోసాలకు పాల్పడుతున్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. డీలర్లు ప్రతి కార్డుదారునిపై 10 కిలోలకు గానూ 2 కిలోలు తక్కువ వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై డీలర్లను నిలదీస్తే మాకు కూడా స్టాక్ పాయింట్ల నుంచి తక్కువ వస్తుందని మేము ఏమి చేయాలని బుకాయిస్తున్నారు. తూకాల్లో అవకతవకలపై సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తూకాల్లో మోసాలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకోవాలని రేషన్ కార్డుదారులు కోరుతున్నారు.

విద్యార్థులు జ్ఞానం పెంచుకోవాలి : సిఐ

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

విద్యార్థులు జ్ఞానం పెంపొందించుకో వాలని రామగిరి సిఐ వల్లాల శ్రీధర్‌రాజు సూచించారు. పట్టణంలోని రిషి విద్యాలయలో సోమవారం నిర్వహించిన ఇన్వెస్టర్ సెర్మనీ వేడుకలకు సిఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా హౌస్ మాస్టర్స్, మిస్టర్స్, కెప్టెన్, వైస్ కెప్టెన్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్‌కు బ్యాడ్జీలు, కండువాలు అందజేశారు. సిఐ మాట్లాడుతూ ఐక్యత, సోదర భావం, సంస్కృతిని కాపాడడం ఎంతో ముఖ్యమన్నారు. డీన్ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్, సిపిఓ రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికైన వారు విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలని సూచిం చారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని, ఓటు ద్వారా మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే పిల్లలు రాజకీయ అవగాహన కలిగి సమ సమాజాన్ని స్థాపించేలా ప్రయత్నం చేయాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏవో రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

భర్త కోసం రోడ్డుపై బైటాయించిన భార్య

ప్రజాశక్తి-తాడిమర్రి

భర్త కోసం భార్య రోడ్డుపై బైటాయించిన సంఘటన సోమవారం రాత్రి తాడిమర్రిలో చోటు చేసుకుంది. వివరాలు.. తాడిమర్రికి చెందిన ఓంకారేశ్వర్, హిమబిందు ప్రేమించుకున్నారు. వారి కులాలు వేర్వేరు కావడంతో ఇరు కుటుంబాల్లో వివాహానికి అడ్డుచెప్పారు. వారు గత ఏప్రిల్ 17వ తేదీ ఇంటి నుంచి వెళ్లిపోయి అనంతపురంలో వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత పోలీస్ అధికారుల సమక్షంలో ఇరు కుటుంబాలకు సర్ది చెప్పారు. అప్పటి నుంచి వారు అనంతపురంలో ఓ అద్దె ఇంట్లో జీవనం సాగించేవారు. పది రోజుల క్రితం ఓంకారేశ్వర్ ఇంటికి తాళం వేసి వెళ్లిపోయాడు. దీంతో హిమబిందు అనంతపురంలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఓంకారేశ్వర్ తాడిమర్రిలో వారి తల్లిదండ్రుల వద్ద ఉన్నట్లు తెలుసుకొని సోమవారం రాత్రి 7 గంటల సమయంలో అక్కడికి చేరుకుంది. తన భర్తను అప్పజెప్పాలని వారి ఇంటి ముందు రోడ్డుపై బైటాయించింది. విషయం తెలుసుకున్న పోలీసులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో హిమబిందు అక్కడి నుంచి వెళ్లిపోయింది.


సొసైటీ ప్రత్యేకాధికారి బి.జనార్ధన్‌కు ఫిర్యాదు చేస్తున్న కూటమి నేతలు

సొసైటీ భూఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ముదిగుబ్బ

ముదిగుబ్బ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సొసైటీ)కు చెందిన గుంజేపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని 2.4 ఎకరాల భూమిని కొందరు ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించుకున్నారని స్థానిక కూటమి నాయకులు తెలిపారు. ఆ భూమిలో కొందరు వ్యాపార కేంద్రాలు, నివాస గృహాలు నిర్మించుకు న్నారని తెలిపారు. ఈ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని సొసైటీ అభివృద్ధికి వినియోగించాలని సొసైటీ ప్రత్యేకాధికారి బి.జనార్ధన్‌కు విన్నవించారు. కార్యక్రమంలో రాళ్ల అనంతపురం ప్రాథమిక సహకార సంఘం స్పెషల్ ఆఫీసర్ పి.శివకుమార్, సీఈఓ మహేష్ బాబు, శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బాసినేని రమేష్‌బాబు, నాయకులు తుమ్మల మనోహర్, సోమల ప్రకాష్, రామకృష్ణ, ఉత్తమనాయుడు, నారాయణస్వామి, నరసింహయాదవ్, అమర, సూర్యనారాయణ, సుబ్బరాయుడు, బాలిరెడ్డి, చంద్ర పాల్గొన్నారు.

పాత్రికేయునిపై దాడి హేయం.. కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్/సోమందేపల్లి

ప్రజాశక్తి పాత్రికేయుడు హరిప్రసాద్‌పై దాడి చేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పలువురు పాత్రికేయులు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. పాత్రికేయులు మాట్లాడుతూ పరిగి మండలంలోని నరసాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న కొందరు ఉపాధ్యాయులు పాత్రికేయుని విధు లకు ఆటంకం కలిగించడంతో పాటు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఆ ఉపాధ్యాయులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కలెక్టర్ ఈ విషయంపై విచారణ చేపట్టాలని అక్కడే ఉన్న డిఇఒ క్రిష్టప్పను ఆదేశించారు. వినతి ఇచ్చిన వారిలో జిల్లా విలేకరులు పూల శ్రీనివాసులు, బసయ్య, గంగాధర్, షేక్షావలి, అంజలి, తదితరులు పాల్గొన్నారు. అలాగే సోమందేపల్లి మండలంలోని విలేకరులు కూడా ప్రజాశక్తి పాత్రికేయుడు హరిప్రసాద్‌పై దాడి చేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసు కోవాలని కోరుతూ సోమందేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేశారు.


కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పట్టణంలో చిత్రావతి రోడ్డులో ఉన్న రంగసాయి అపార్ట్‌మెంట్‌లో సత్యసాయి భక్తురాలు ఉమసేన్(98)చాలా కాలంగా నివాసం ఉంటుంది. ఆమె వృద్ధాప్యం, అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఆమెకు సంబంధించి ఎవరూ లేరు. దీంతో ఖిద్మత్ ఎ ఖల్క్ ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన షామీర్, అలీ, మెకానిక్ షెక్షా వృద్ధురాలి మృతదేహాన్ని వైకుంఠ రథంలో కర్నాటక నాగేపల్లి సమీపంలో ఉన్న విద్యుత్ దహన వాటికకు తీసుకెళ్లి హిందూ సంప్రదాయం పరంగా అంత్యక్రియలు నిర్వహించారు.

నేడు ఆర్థిక అవగాహన కార్యక్రమం

రొద్దం : స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద మంగళవారం ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సింగిల్‌విండో అధ్యక్షులు వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఎడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి హాజరవనున్నటు తెలిపారు. కావున రైతులు హాజరై ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

7న చేనేతల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7వ తేదీ పుట్టపర్తిలో ధర్నా చేపట్టనున్నట్లు చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు ఎస్‌హెచ్.బాషా, గుంపు హరి తెలిపారు. వారు సోమ వారం పట్టణంలోని చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో వ్యవసాయం తర్వాత చేనేత ప్రధాన వృత్తిగా ప్రసిద్ధి చెందిన పరిశ్రమ అన్నారు. అలాంటి చేనేత రంగం కార్పొరేట్ విధానాల వల్ల నేడు సంక్షోభంలో చిక్కుకుందన్నారు. ఫలితంగా చేనేత కార్మి కులు ఆకలి చావులు, ఆత్మహత్యలకు బలి అవుతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేతపై జిఎస్‌టి వేయడంతో చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పలు వస్తువులపై జిఎస్‌టి తగ్గించినా, చేనేత ఉత్పత్తులపై తగ్గించకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం ఇస్తున్న నేతన్న నేస్తం పథకాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బడ్జెట్‌లో చేనేత కేటాయింపులు కూడా లేవన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎక్కడా అమలు కావడం లేదన్నారు. చేనేతలకు రూ. 25 వేలు ఇస్తామన్న హామీ అమ లుకు నోచుకోలేదన్నారు. ఆయా సమస్యలపై ఈ నెల 7వ తేదీ నిర్వహించ తలపెట్టిన ధర్నాను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చేనేత సంఘం నాయకులు ఖాదర్‌బాషా, జంగమన్న, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి : ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ పోలీస్ అధికా రులను ఆదేశించారు. నగరంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ఎస్పీ ఆధ్వర్యంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించగా మొత్తం 72 అర్జీలు అందాయి. ఎస్పీ అర్జీదారులతో ముఖా ముఖి మాట్లాడి సమస్యలు విన్నారు. ఎక్కువగా కుటుంబ కలహాలు, మోసాలు, భూ, ఆస్తి వివాదా లు, నకిలీ పత్రాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందాయి. ఆయా సమస్య లపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ ఫోన్‌ఓ మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడా లని ఆదేశించారు. బాధితుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా మని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, డిసిఆర్‌బి సిఐ శ్రీనివా సులు, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి, సిఐలు ఇస్మాయిల్, లక్ష్మీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

మార్కెట్ యార్డులో సదుపాయాలు కల్పిస్తాం : ఛైర్మన్

ప్రజాశక్తి-కొత్తచెరువు

కొత్తచెరువు మార్కెట్ యార్డులో రైతులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఛైర్మన్ పూల శివప్రసాద్ తెలిపారు. ఆయన సోమవారం మార్కెట్ యార్డ్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. మార్కెట్‌యార్డ్ ఆవరణలో ప్లాట్‌ఫారం లేక రైతులు రోడ్లపై ధాన్యం ఆరపోస్తున్నారని, దీంతో ప్రమాదాలు జరిగే అవకా శాలు ఉన్నాయన్నారు. కావున మార్కెట్ యార్డుల్లోనే ప్లాట్ ఫారంలు ఏర్పాటు చేస్తామని, ఇకపై రైతుల అక్కడే ధాన్యం ఆరబోసుకోవచ్చని తెలిపారు. అలాగే ధాన్యం గోడౌన్లలో నిల్వ చేసుకోవడానికి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రస్తుతం గొర్రెల సంత జరుగు తుందని, ఇకపై పశువుల సంత నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. పశువుల నీళ్ల కోసం తొట్టెలు ఏర్పాటు చేస్తామన్నారు. కావున రైతులు ఈ మార్కెట్ యార్డును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతునాయక్, మార్కెట్ యార్డ్ సిబ్బంది ఉన్నారు.


మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతున్న ఛైర్మన్ పూలశివప్రసాద్

పరిష్కారం కాని శ్మశానవాటిక దారి సమస్య

కొర్లకుంటవాసుల ఆందోళన

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలోని కొర్లకుంట ఎస్సీ కాలనీ శ్మశానవాటిక దారి సమస్యను పరిష్కరిస్తామని అధికా రులు హామీ ఇచ్చారు. అయితే నేటికీ ఆ దారి సమస్యను పరిష్కరించకపోవడంతో ఎస్సీ కాలనీ వాసులు సోమవారం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అక్కడే టెంట్ వేసి వంటవార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించేంత వరకూ వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. రాత్రంతా కార్యాలయం వద్దే మకాం వేసి ఇక్కడే నిద్రిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ హిందూపురం కార్యదర్శి వినోద్‌కుమార్, కొర్లకుంట కాలనీ వాసులు గోపాలకృష్ణ, నరేంద్ర, వేణు, లక్ష్మీపతి, గంగాధర్, గోపాల్, పాల్గొన్నారు.


కార్యాలయం ముందు బైటాయంచిన ఎస్సీ కాలనీ వాసులు

ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

ప్రజాశక్తి-పెనుకొండ

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోణంకి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని పలుగ్రామాల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సోమవారం ఎస్‌టియు సభ్యత్వ నమోదు-సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎప్పుడో డీఎస్సీ రిక్రూట్‌మెంట్ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ పాస్ కావాలనడం అన్యాయం అన్నారు. టెట్ నుంచి మినహాయించే విధంగా కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పిఆర్‌సి అమలయ్యే లోపు 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రవీంద్ర, మండల నాయకులు లక్ష్మీనరసప్ప, విజయ్, నరసింహారెడ్డి, శ్రీధర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

అట్టహాసంగా రాతి దూలం లాగుడు పోటీలు

తాడిమర్రి : మండలంలోని పిన్నదరి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం భోగేశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, హోమం, అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అలాగే రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన తోపుదుర్తికి చెందిన చెన్నప్ప, గార్లదిన్నె రామాంజనేయులు, బళ్లారి సిద్దేశ్వరరెడ్డి, తోట తిరుపాల్‌రెడ్డి, పుత్తూరు పునీత్‌రెడ్డి, షారుక్ ఖాన్‌లకు వరుసగా రూ. 50వేలు, రూ. 40వేలు, రూ. 30వేలు, రూ. 20వేలు, రూ. 10వేలు, రూ. 5వేలు అందజేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు గొంగటి రమేష్, రమణ, విశ్వనాథ్, కేశవనాయుడు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

ప్రజాశక్తి-చిలమత్తూరు

స్థానిక పాలకేంద్రం సమీపంలో సోమవారం మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందుగానే డిప్యూటీ తహశీల్దార్ జగన్నాథ్, ఎంపిడిఒ రామణమూర్తి, కార్యదర్శి సావిత్రికి వినతి పత్రం అందజేశారు. గతంలో గ్రామ సభ తీర్మానం మేరకు నిర్ణయించిన ప్రదేశంలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు సహకరించాలని అధికారులను కోరారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన బంకులను తొలిగించాలని వారు కోరడంతో స్పందించిన కార్యదర్శి బంకులు వేసుకున్న వారికి తొలగించాలని ఆదేశిస్తూ నోటీసులు అందజేశారు. కార్యదర్శి సావిత్రి సమక్షంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.


విద్యార్థిని శ్రావణితో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు శ్రావణి

లేపాక్షి : మండలంలోని కొండూరు జడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న శ్రావణి అండర్-17 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శేషగిరి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ తెలిపారు. శ్రావణి మండల, పెనుకొండ డివిజన్, జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విభాగంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 32 మంది క్రీడాకారులు పోటీపడగా ప్రతిభ చాటిన ఐదుగురిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. అందులో శ్రావణి ద్వితీయ స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయి చెస్ పోటీలు పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు జరుగుతాయన్నారు. శ్రావణిని హెచ్‌ఎం, పిఇటితో పాటు ఎస్‌ఎంసి ఛైర్మన్ నాగ రాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందిస్తూ జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ర్యాలీ

ధర్మవరం రూరల్ : పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని గొట్లూరు గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 6వ రోజైన సోమవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామం లోని ఆర్చ్ వద్ద నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకూ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా. ఎస్.షమీఉల్లా, ఎం.భువనేశ్వరి, జి.ఆనంద్, వైద్య సిబ్బంది వై.అఖిల, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వేడుకోలు

పెనుకొండ : ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాన్ని ఖాళీ చేయమని ఓ వ్యక్తి బెదిరింపులకు పాల్పడుతున్నాడని అతడి నుంచి రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కోరుతూ సోమవారం హిందూ పురం మండలం రాచపల్లి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్‌లో వినతి పత్రం ఇచ్చారు. బాధితుడు మాట్లాడుతూ రాచపల్లి గ్రామంలో 1996లో ప్రభుత్వం 2 సెంట్ల స్థలం మంజూరు చేసి పట్టా కూడా ఇచ్చిందన్నారు. అందులో గుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. ఇదే స్థలానికి 2022లో కొత్తగా పొజిషన్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారన్నారు. అయితే ఇదే గ్రామానికి చెందిన సిద్ధారెడ్డి అక్రమంగా పట్టా సృష్టించి బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. దీనిపై రెవెన్యూ అధికారులు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

రొద్దం : మండలంలోని ఎం.కొత్తపల్లి గ్రామంలో సోమవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వాల్మీకి సామాజిక వర్గం మహిళలు కళశాలు, జ్యోతులు నెత్తిన ఎత్తుకుని వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి మహర్షి వాల్మీకి చిత్రపటం చుట్టూ ప్రదక్షిణలు చేసి జ్యోతులు సమర్పించారు.

పొలాల్లో కేబుల్ వైర్లు చోరీ

చిలమత్తూరు : మండలంలోని వెంకటాపురం గ్రామంలో దొంగలు స్వైర విహారం చేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 11 వ్యవసాయ బోర్ల వద్ద చోరీలకు పాల్పడ్డారు. దీంతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. వ్యవసాయ బోర్ల వద్ద ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను దొంగలు రాత్రికి రాత్రే ఎత్తుకెళు న్నారు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. వెంకటాపురం గ్రామంలో 11 మంది రైతుల వ్యవసాయ బోర్ల కేబుల్ వైర్లను ఎత్తుకెళ్లారు. 3 నెలల క్రితం కూడా దొంగలు 6 బోర్ల వద్ద దొంగలు స్టార్టర్లు, కేబుల్ వైర్లు కట్ చేసి ఎత్తుకెళ్లారు. పోలీసులు దొంగల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి వారి ఆటకట్టించాలని రైతులు కోరుతున్నారు.

హెచ్ఐవి బాధితులకు ఫ్రెండ్స్ ట్రస్ట్ చేయూత

ప్రజాశక్తి-తలుపుల

స్థానిక పిహెచ్‌సిలో సోమవారం మండలంలోని 25 మంది హెచ్ఐవి బాధితులకు రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులు అధైర్య పడకుండా మంచి పౌష్టికాహారం, క్రమం తప్పకుండా మందులు తీసుకుం టూ వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవాలని సూచించారు. మీకు ఫ్రెండ్స్ ట్రస్ట్ ఎప్పుడూ తోడుగా ఉంటూ సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జన జాగృతి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, వైద్యాధికారి లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక కెజిబివిలో సోమవారం స్కూల్ లెవెల్ ఒకేషనల్ స్కిల్స్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా బ్యూటీ అండ్ వెల్‌నెస్, ట్రేడ్‌కు సంబంధించి పోటీలు నిర్వహించారు. సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొనగా 9వ తరగతి విద్యార్థి మైనావతి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే పూర్ల బిందు, పవిత్ర, తేజశ్విని, లావణ్య, అక్షిత, మహేశ్వరి, స్నేహ, అశ్విని, శిల్ప, లహరి, శ్వేత ప్రతిభ చాటారు. వీరికి హెచ్‌ఎం నాగరత్న, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. వీరు ఈ నెల 7వ తేదీ జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని పిఇటి నాగమణి తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందించారు.


ఒకేషనల్ స్కిల్స్ కాంపిటీషన్స్‌లో ప్రతిభ చాటిన విద్యార్థినులు

సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

స్వచ్ఛాంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవానీ రవికుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సామాజిక సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా మెలగాలని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్ అన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కురుగుంట గ్రామ పరిధిలో నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భవానీ రవికుమార్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణు ప్రియ నేతృత్వంలో వారం రోజుల పాటు విద్యార్థులతో సామాజిక సేవలో భాగంగా ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజలకు సామాజిక సేవలు అందించడాన్ని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతి మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రాని అమలు చేశారన్నారు. ఆదర్శంగా తీసుకొని కురుగుంట గ్రామం పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండడం వల్ల స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్‌ఛైర్మన్ లక్ష్మణ్ ప్రసాద్, కార్యదర్శి మోహన్‌కృష్ణ, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బి.జీవన్ కుమార్, మై భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.శ్రీనివాసులు, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ మణిదీపిక, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, సభ్యులు కే.మహేంద్ర, శిరీష, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.సహదేవుడు, మై భారత్ నోడల్ ఆఫీసర్ యం.అక్షుతానంద, ప్లాస్మా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యం.నాగేంద్ర, కురుగుంట గ్రామ పంచాయతీ సెక్రటరీ సర్దార్ వలి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు తేజస్విని, వెంకట సాయి, చంద్రశేఖర్, ఫణిరాజ్, మైత్రి, హరిత, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న భవానీ రవిశంకర్

ఉచితంగా మొక్కలు పంపిణీ

అనంతపురం : కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని నగరంలోని శ్రీనివాస్‌నగర్ సీతారామాంజనేయ దేవస్థానంలో దాత సహాయ సహకారాలతో 600 ఉసిరి మొక్కల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము, శ్రీవారి సేవకులు ప్రసాద్, అనిల్, ముఖేష్, శివ, సురేష్, ప్రకాష్, శ్రీనివాస్‌రావు, సుంకిరెడ్డి, నాగరాజు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి వేడుకలు

కుందుర్పి : మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామంలో సోమవారం వాల్మీకి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వాల్మీకి మహిళలు పూర్ణకుంభాలతో ఊరేగింపుగా వచ్చి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచు లలితమ్మ బొమ్మయ్య, వాల్మీకి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ సేవా శిబిరం

రాయదుర్గం : గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం గ్రామంలో కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించిన జాతీయ సేవా శిబిరం సోమవారం ముగిసింది. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీరాపురం తండాలో ఉన్న ఆలయాల వద్ద చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసన్, ఎన్ఎస్ఎస్ పిఒ డి.నారాయణ, అధ్యాపకులు గోవర్దన్, పాలరాజ్, నాగరాజురెడ్డి, సర్పంచు నాగరాజు, గ్రామపెద్దలు తిప్పేరుద్ర, సత్యనారాయణ, ఉపాధ్యాయులు విశ్వనాథ్, మోహన్‌బాబు, చిత్రయ్య, ప్రశాంత్, శ్రీదేవి, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘర్షణలో నలుగురికి గాయాలు

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో రెండు కుటుంబాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. ఆవులు మేత మేస్తుండగా చిన్న ఘర్షణతో మొదలై రక్తగాయాల వరకూ దారితీసిందన్నారు. ఆయా బాధితు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు

సామాజిక బాధ్యతలపై అవగాహన

ప్రజాశక్తి-శింగనమల

పోలీసు వారోత్సవాల్లో భాగంగా బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటి)లో సామాజిక బాధ్యతలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా 'లైంగిక వేధింపుల నుంచి మహిళలు, పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 14వ బెటాలియన్ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ మహబూబ్‌బాషా, 14వ బెటాలియన్ సిఐ టి.రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపికి సన్మానం

బుక్కరాయసముద్రం : ఇటీవల అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన ఎంపిపి దాసరి సునీతను మండల టిడిపి నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిపి కార్యాలయంలో మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, పండు, నాన్న, రవీంద్ర, ఆదినారాయణ, జొన్నా రామయ్య, ఓబుళపతి, వడియంపేట సర్పంచు నాగార్జున, వసంత్‌కుమార్, గంగాధర్, వాసుదేవరెడ్డి, బుల్లే ఉజ్జినప్ప, పోలప్ప, నాయకులు పాల్గొన్నారు.


ఎంపిపిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

జాబ్‌మేళా బ్రోచర్ విడుదల

కళ్యాణదుర్గం టౌన్ : ఏపి బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో చేపట్టే జాబ్‌మేళా బ్రోచర్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు విడుదల చేశారు. డిసెంబర్ 13న అమరావతిలో హిందూకాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్రాహ్మణసంఘం సభ్యులు ఏఎల్ఎన్ శాస్త్రీ, తాలుక అధ్యక్షులు నాగభూషణం, ఉపాధ్యక్షులు సతీష్‌చంద్ర తదితరులు సోమవారం ఎమ్మెల్యేను కలిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ లక్ష్మీదేవి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు

ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుంచి మినహాయించాలి

అనంతపురం సిటీ : రాష్ట్రంలో 2009 తర్వాత నియమించిన ఉపాధ్యాయులకు టీచర్ ఎబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత సాధించాలని, టెట్ మినహాయింపు విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదని విద్యాశాఖ అధికారులు చెప్పడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈమేరకు ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్‌లో సవరణలు చేయాలని భారత రాష్ట్రపతి, దేశ ప్రధాన మంత్రి, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రులకు లేఖ రాసినట్లు తెలిపారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలని వినతి

కళ్యాణదుర్గం టౌన్ : కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలో నెలకొన్న దళితుల సమస్యలను పరిష్కరించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గోవిందప్ప, వెంకటేష్, రాయుడు, రామన్న, శ్రీకాంత్, జనార్దన్, సవారప్ప తదితరులున్నారు.

పొగాకు వినియోగం హానికరం

పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరమని ఆర్‌డిఒ వసంతబాబుతోపాటు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, ఎంపిడిఒ ధనుంజయ, సిడిపిఒలు ప్రసన్నలక్ష్మి, పద్మవతి అన్నారు. ఈమేరకు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పొగాకు వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ప్రోగ్రామ్ అధికారి రాజేష్, ఆరోగ్య కార్యకర్తలు జాన్సన్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థి దశ నుండి సేవాభావాలను అలవర్చుకుని సామాజిక అభివృద్ధికి విద్యార్థులు సహకరించాలని సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి, పరిపాలనా అధికారి గంగిరెడ్డి సూచించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని కొల్లకుంటలో సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లకుంట గ్రామంలో ఈ నెల 9వ తేదీ వరకు ప్రత్యేక శిబిరం జరుగుతుందన్నారు. ప్రతిరోజు వివిధ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, పారిశుధ్యం, శ్రమదానం వంటి వాటిలో వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పార్థసారథి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.


శిబిరం ప్రారంభంలో విద్యార్థులు, అధ్యాపకులు

బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలి

సంరక్షణ కేంద్రాలన్నీ లైసెన్స్ పొందాల్సిందే..

జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు తరచూ తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్‌లో బాలల సంరక్షణ కేంద్రాల జిల్లాస్థాయి సిఫారసు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలలో బాలలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఆరోగ్య రక్షణ మంచి వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 10 అర్హత కలిగిన చైల్డ్ కేర్ సంస్థలకు సంబంధించి జిల్లా స్థాయి సిఫారసు కమిటీ ఆమోద చర్యలను తీర్మానించారు. గుంతకల్లు కేంద్రానికి సంబంధించి పూర్తిస్థాయిలో కేంద్రాన్ని తనిఖీ చేసి తగిన వివరాలతో తదుపరి కార్యాచరణ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి సమస్యలు లేకుండా బాలల సంరక్షణ కోసం అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా కేంద్రాల నమోదు కానీ పిల్లల సంరక్షణ కేంద్రాలు ఉండకూడదన్నారు. పిల్లల సంరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని పిల్లల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రాల పని తీరు మంచి వాతావరణంలో కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో కమిటీ ఛైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ అరుణ, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డిపిఒ ఖలీల్, డిసిపిఒ మంజునాథ్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను అరికట్టడంలో 'కూటమి' విఫలం : వైసిపి

ప్రజాశక్తి-హిందూపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయని వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి విమర్శించారు. బెల్ట్ షాపులతోపాటు కల్తీ కల్లు విక్రయాలు పెరిగిపోయాయని అన్నారు. ఇటీవల కల్తీ కల్లు సేవించి హిందూపురం రూరల్ మండలం చౌళూరు గ్రామానికి చెందిన 10 మంది తీవ్ర అస్వస్థతకు గురై గౌరీబిదనూరు మానస ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో వారిని సోమవారం గుడ్డంపల్లి వేణురెడ్డి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్తీ కల్లు సేవించి ఆసుపత్రి పాలైన బాధితులను ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. కనీసం ఆయా బాధితులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. అనారోగ్యం పాలైన బాధితులు సొంత డబ్బులతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు హిందూపురాన్ని కల్తీపురంగా మార్చేశారని ఎద్దేవా చేశారు. కనీసం ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించి కల్తీ కల్లు బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కల్తీకల్లు విక్రయాలపై చర్యలు తీసుకోకపోతే వైసిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


బాధితులను పరామర్శిస్తున్న వేణురెడ్డి